# Adikavi Nannaya University :: Rajamahendravaram

# Department of Telugu – B.A., etc., Programmes

**Revised Syllabus under CBCS Pattern**

w.e.f. 2020-21

**Core Subjects - SPECIAL TELUGU**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం :: రాజమహేంద్రవరం

తెలుగు **శాఖ - బి ఎ., తదితర ప్రోగ్రాములు**

సిబిసిఎస్ **పద్ధతిలో సవరించబడిన పాఠ్యప్రణాళిక**

**2020-21 విద్యా సంవత్సరం నుంచి**

స్పెషల్ తెలుగు - **పాఠ్యప్రణాళిక**

## Subject Curricular Framework

| Sem | Course | Title | Hrs/Wk | Credits | Max. Marks | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | IA | SE | SE |
| I | I | Pracheena Kavithaa Parichayam | 05 | 05 | 25 | 75 | 100 |
| II | II | Aadhunika Kavithaa Parichayam | 05 | 05 | 25 | 75 | 100 |
| III | III | Pracheena Telugu Sahithya Charithra | 05 | 05 | 25 | 75 | 100 |
| IV | IV | Aadhunika Telugu Sahithya Charithra | 05 | 05 | 25 | 75 | 100 |
| V | V | Telugu Sahithya Vimarsa | 05 | 05 | 25 | 75 | 100 |

## పాఠ్యప్రణాళిక (5 కోర్సులు)

| సె.మి. | కోర్సు | శీర్షిక | పీరియడ్లు/ వారానికి | క్రెడిట్లు | మొత్తం మార్కులు | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | IA | SE | SE |
| I | I | ప్రాచీన కవితా పరిచయం | 05 | 05 | 25 | 75 | 100 |
| II | II | ఆధునిక కవితా పరిచయం | 05 | 05 | 25 | 75 | 100 |
| III | III | ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర | 05 | 05 | 25 | 75 | 100 |
| IV | IV | ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర | 05 | 05 | 25 | 75 | 100 |
| V | V | తెలుగు సాహిత్య విమర్శ | 05 | 05 | 25 | 75 | 100 |

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు
## అంశం: స్పెషల్ తెలుగు  సెమిస్టర్-1
## కోర్సు-1 : ప్రాచీన కవితా పరిచయం

యూనిట్ల సంఖ్య:5  పీరియడ్ల సంఖ్య:75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
2. మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేసుకుంటారు. శివకవుల కాలంనాటి మత,ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహించగలరు.
3. తిక్కన మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్యశిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహిస్తూ, గ్రాంథికభాష రూపుదిద్దుకున్న క్రమాన్ని గుర్తించగలరు.
4. మార్గకవిత ప్రబంధప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధయుగ విశిష్టతను, అల్లసాని కవితలోని జిగిబిగిని ఆస్వాదించగలరు. కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు గ్రహించగలరు.
5. పోతన భాగవత విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకోగలరు. మొల్ల రామాయణంలోని కవితా చమత్కారాన్ని, కావ్యేతిహాస ప్రక్రియా విశిష్టతను, శబ్దసౌందర్యాన్ని గ్రహించగలరు.

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I :**

బెజ్జమహాదేవి కథ – పాల్కురికి సోమన

(బసవపురాణం – తృతీయాశ్వాసం – 151 వ పుట నుండి – 160 వ పుట వరకు)

('మఱియును విను బెజ్జమహాదేవియనంగ.... యమ్మవ్వయను నామమయ్యె వెండియును')

**యూనిట్–II :**

నాడీజంఘోపాఖ్యానం– తిక్కన

(ఆంధ్రమహాభారతం – శాంతి పర్వం– తృతీయశ్వాసం)

"మఱునాడు నదీనందనుం గొలిచియుండి ధర్మనందనుడు....(472వ పద్యం) నుండి ....

....భీష్ముడు భీమాగ్రజునకుం జెప్పె.(528 వచనం) వరకు

**యూనిట్–III :**

ప్రహ్లాద చరిత్రము – బమ్మెర పోతన (ఆంధ్రమహాభాగవతం – సప్తమస్కంధం)

(115వ పద్యం "తన యందు..... నుండి

185వ పద్యం...జనకద్రోహిన్ మహింగంటిరే" వరకు)

**యూనిట్–IV:**

వరూధినీ ప్రవరులు – అల్లసాని పెద్దన

(స్వారోచిష మనుసంభవము – ద్వితీయాశ్వాసం)

(3వ పద్యం "అటఁజని కాంచె..... నుండి....77వ వచనం....

నిత్యకృత్య సత్కర్మకలాపంబు నిర్వర్తించె" వరకు)

**యూనిట్–V:**

ఆశోకవనంలో జానకి – మొల్ల (రామాయణము – సుందరకాండము)

"హనుమంతుడు రాముని కుశలవార్తను సీతకు విన్నవించుట"

(90 వ పద్యం–తనకు దిక్కులేమిఁ దలపోసి దుఃఖింప, పవనసుతుడు మనుజ భాష పలికె.... నుండి 123వ పద్యం... నిజంబు నమ్ముమా!" వరకు)

**ఆధార గ్రంథాలు:**

1. శ్రీమదాంధ్ర మహాభారతము:శాంతిపర్వము .... తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2. స్వారోచిష మనుసంభవము – అల్లసాని పెద్దన (వావిళ్ళవారి ప్రచురణ)
3. బసవపురాణము – పాల్కురికి సోమన (వావిళ్ళవారి ప్రచురణ)
4. ఆంధ్రమహాభాగవతము – తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
5. మొల్ల రామాయణము – ఎమెస్కో ప్రచురణ

❖ ఆయా పాఠ్యాంశాల 'అభ్యాసం'లో ప్రతిపదార్థ పద్యాలు, కంఠస్థ పద్యాలు, సందర్భవాక్యాలు, సంగ్రహ సమాధాన ప్రశ్నలు, వ్యాసరూప సమాధాన ప్రశ్నలు, ఛందో విశేషాలు, అలంకారాల ప్రస్తావన తప్పనిసరిగా ఇవ్వాలి.

**❖ సూచించబడిన సహపాఠ్య కార్యకలాపాలు**

1. ప్రాచీన పాఠ్యాంశాల్లోని విషయాలను నేటి సామాజికదృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం
2. పాఠ్యప్రణాళికలోని అంశాలపై విద్యార్థులచేత సమీక్షలు/వ్యాసాలు/సెమినార్లు నిర్వహింపచేయడం.
3. ప్రాచీన తెలుగు కవుల నిర్ణీత పద్యకావ్యంపై విద్యార్థులచేత విశ్లేషణ చేయించడం–కేస్ స్టడీ.
4. తరగతి గదిలో శీర్షికలనిచ్చి విద్యార్థులచేత పద్యరచనకు ప్రయత్నింపజేయడం.
5. క్రింది కవుల రచనల్లోని అంశాలను ప్రత్యేకంగా పరిశీలింపజేయడం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ. నలోపాఖ్యానం | – | నన్నయ | ఆ. కీచకవధ | – | తిక్కన |
| ఇ. జడివాన (వర్ణన) | – | ఎఱ్ఱన | ఈ. గజేంద్రమోక్షం | – | పోతన |
| ఉ. పారిజాతాపహరణ ఘట్టం | – | తిమ్మన | | | |

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**ప్రశ్నాపత్ర నమూనా**

| | | | |
|---|---|---|---|
| అ. ప్రతిపదార్థ పద్యాలు–(అంతర్గత ఛాయిస్) | | (2–1) | 1×8=8 మా |
| ఆ. కంఠస్థ పద్యం–(అంతర్గత ఛాయిస్) | | (2–1) | 1×3=3 మా |
| ఇ. సందర్భ వాక్యాలు– | | (6–4) | 4×3=12 మా |
| ఈ. సంగ్రహ సమాధాన ప్రశ్నలు | | (6–4) | 4×3=12 మా |
| ఉ. వ్యాస ప్రశ్నలు | | (6–3) | 3×8=24 మా |
| ఊ. వ్యాకరణం– | సంధులు | (6–4) | 4×1=4 మా |
| | సమాసాలు | (6–4) | 4×1=4 మా |
| | అలంకారాలు | (2–1) | 1×4=4 మా |
| | ఛందస్సు | (2–1) | 1×4=4 మా |

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-2

## కోర్సు-2 : ఆధునిక కవితా పరిచయం

యూనిట్ల సంఖ్య: 5 పీరియడ్ల సంఖ్య: 75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగుకవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.
2. దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ,మానవతావాదం మొదలైన భావాలను పెంపొందించుకోగలరు.
3. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకోగలరు.
4. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందగలరు.
5. ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహించగలరు. శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి భాష దగ్గర కావడాన్ని అవగాహన చేసుకోగలరు.

## పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I :**

జన్మభూమి (గేయం) – రాయప్రోలు సుబ్బారావు

**యూనిట్–II :**

వేమన నీతి – వేమన పద్యాలు
(1వ పద్యం నుండి 30వ పద్యం వరకు) – 30 పద్యాలు

**యూనిట్–III :**

గబ్బిలం – గుర్రం జాషువా
గబ్బిలం–మొదటిభాగం–మొదటిపద్యం–"చిక్కిన కాసుచే....
..... 40వ పద్యం 'నీయౌదార్యగుణంబు...పుణ్యాంగనా!" వరకు

**యూనిట్–IV:**

భిక్షువర్షీయసీ (కవితా ఖండిక) – శ్రీరంగం శ్రీనివాసరావు (మహాప్రస్థానం నుండి)

**యూనిట్–V:**

అమృతం కురిసిన రాత్రి (కవితా ఖండిక) – దేవరకొండ బాలగంగాధర తిలక్
('అమృతం కురిసిన రాత్రి' లోని 82వ పుట నుండి 83వ పుట వరకు)
ప్రచురణ. విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్

**ఆధార గ్రంథాలు:**

1. జన్మభూమి (గేయం) – రాయప్రోలు సుబ్బారావు
2. వేమన నీతి – వేమన పద్యాలు – రెడ్డి సేవాసమితి వారి ప్రచురణ
3. గబ్బిలం (మొదటి భాగం) – గుర్రం జాషువా
4. మహాప్రస్థానం – శ్రీరంగం శ్రీనివాసరావు
5. అమృతం కురిసిన రాత్రి – దేవరకొండ బాలగంగాధర తిలక్

❖ ఆయా పాఠ్యాంశాల అభ్యాసంలో ముఖ్యమైన ప్రతిపదార్థ పద్యాలను, కవితలను, కంఠస్థపద్యాలను సూచిస్తూ; సందర్భవాక్యాలు, సంగ్రహ సమాధానప్రశ్నలు, వ్యాసరూప సమాధానప్రశ్నలు ఇవ్వాలి.

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. ఒక కవి/రచయిత/ విమర్శకుడితో ఉపన్యాసం ఇప్పించడం
2. పాఠ్యప్రణాళిక లోని కవితల మీద విద్యార్థులచేత సమీక్షలు/ సెమినార్/వ్యాసాలు రాయించడం
3. ఆధునిక కవియొక్క కవిత్వాన్ని విశ్లేషించడం –కేస్‌స్టడీ నిర్వహణ
4. తరగతిగదిలోనే ఒక శీర్షిక ఇచ్చి, విద్యార్థులతో సొంతంగా కవితలు రాయించడం
5. కింది కవితలను విద్యార్థులచేత పరిశీలింపజేయడం
    అ. ముత్యాల సరాలు – గురజాడ అప్పారావు
    ఆ. నవకవిత – శ్రీశ్రీ (మహాప్రస్థానం నుండి)
    ఇ. సుషుప్తి – అజంతా
    ఈ. రహస్తంత్రి – వేగుంట మోహన్‌ప్రసాద్ (మో)
    ఉ. గోసంగి – ఎండ్లూరి సుధాకర్
    ఊ. గురిచూసి పాడేపాట – ఓల్గా
6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**<u>ప్రశ్నాపత్ర నమూనా</u>**

| | | |
|---|---|---|
| 1. ప్రతిపదార్థ పద్యాలు | (2–1) | 1 × 8 = 8 మా |
| 2. కంఠస్థపద్యాలు | (2–1) | 1 × 3 = 3 మా |
| 3. కవితలకు భావం రాయడం | (2–1) | 1 × 3 = 3 మా |
| 4. సందర్భవాక్యాలు | (5–3) | 3 × 3 = 9 మా |
| 5. సంగ్రహ సమాధాన ప్రశ్నలు | (6–4) | 4 × 3 = 12 మా |
| 6. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు | | 5 × 8 = 40 మా |

వ్యాసప్రశ్నలు ప్రతియూనిట్ నుండి రెండు ప్రశ్నలను ఇస్తూ, అంతర్గత ఛాయిస్‌తో ఒకదానికి సమాధానం రాయమనాలి. మొత్తం ఐదు యూనిట్ల నుండి ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-3

## కోర్సు-3 : ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర

యూనిట్ల సంఖ్య: 5 పీరియడ్ల సంఖ్య: 75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగువారి చరిత్రలో భాగమైన తెలుగు సాహిత్యచరిత్ర, చిరకాలంగా తెలుగువారు ఆచరిస్తున్న సంస్కృతిలో ఎలా అంతర్భాగమైందో తెలుసుకోగలరు.
2. తెలుగుసాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందుతారు.
3. తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తిస్తారు. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకుంటారు.
4. కవులు తమ సృజనాత్మకత ద్వారా సృష్టించిన సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందగలరు.
5. ఆయా శాస్త్రాలో కృషిచేసే వారికి ఆ రంగంలో విషయజ్ఞానం ఎలా అవసరమో తెలుసుకోగలరు. తెలుగుసాహిత్యంలో కృషిచేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరమని గ్రహిస్తారు.
6. కవులు, రచయితలు వాడిన సృజనాత్మక భాషను పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు తమ కళావసరాలు తీర్చుకోగలరు.

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I : ప్రాఙ్నన్నయ యుగం**

1. వాఙ్మయం–సారస్వతం–సాహిత్యం, సాహిత్య అధ్యయన పద్ధతులు
2. సాహిత్య చరిత్ర–యుగ విభజన, 'చరిత్ర–సంస్కృతి–సమాజం–సాహిత్యం'–సంబంధాలు
3. ప్రాఙ్నన్నయ యుగం – భాషా సాహిత్యాలు

**యూనిట్–II : అనువాదయుగం**

4. నన్నయ మహాభారత రచన; నన్నయ కవితారీతులు; నన్నయ భారతాంధ్రీకరణ పద్ధతి
5. శివకవియుగంలోని దేశికవిత్వోద్యమం–నన్నెచోడుడు, పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు
6. మార్గ–దేశి భేదాలు; దేశి కవిత్వోద్యమం; పండితత్రయం

**యూనిట్–III: కావ్య–పురాణయుగం**

7. తిక్కన మహాభారత రచన; తిక్కన కవితాశిల్పం
8. ఎఱ్ఱన భారతారణ్యపర్వ శేష రచన; ఎఱ్ఱన సూక్తివైచిత్రి
9. నాచన సోమన–ఉత్తర హరివంశం; శ్రీనాథుని కృతులు–సమీక్ష;
   పోతన–భాగవత పురాణ రచన

**యూనిట్–IV: ప్రబంధయుగం**

10. ప్రబంధ లక్షణాలు; శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజ కవులు–కృతులు–సమీక్ష
11. ఆముక్తమాల్యద–ప్రబంధలక్షణాలు–సమన్వయం
12. మనుచరిత్ర, వసుచరిత్ర – ప్రబంధ లక్షణాలు–సమన్వయం

**యూనిట్–V: దక్షిణాంధ్రయుగం**

13. పదసాహిత్యం, శతకసాహిత్యం, వచనసాహిత్యం, యక్షగానాలు
14. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం; రఘునాథనాయకుడు–కృతులు–సమీక్ష
15. దక్షిణాంధ్రయుగ ప్రసిద్ధ కవులు–కృతులు–సమీక్ష

**ఆధార గ్రంథాలు:**

1. ఆంధ్రవాఙ్మయ చరిత్రము – ఆచార్య దివాకర్ల వేంకటావధాని
2. సమగ్రాంధ్ర సాహిత్యం – ఆరుద్ర
3. తెలుగు సాహిత్య సమీక్ష(మొదటి సంపుటం) – ఆచార్య జి. నాగయ్య
4. ఆంధ్రసాహిత్య చరిత్ర – ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
5. చారిత్రక సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర – ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. వివిధ సాహిత్యచరిత్ర గ్రంథాల ఆధారంగా విద్యార్థులచేత పాఠ్యప్రాణాళికపై సమీక్షా వ్యాసాలు రాయించడం.
2. తరగతిగదిలో ఒక్కొక్క విద్యార్థికి ప్రత్యేకాంశంగా ఒక ప్రత్యేక కవిని/రచయితను అంశంగా ఇచ్చి, అందులో ప్రాజెక్టు తయారు చేయించడం.
3. వివిధ కవుల / కావ్యాల కావ్యగుణాలను; రచనల్లోని సామాన్యాంశాలను తులనాత్మకపద్ధతిలో చర్చించడం. ఉదా॥ ఎఱ్ఱన-నాచన సోమనల కవితా తారతమ్య పరిశీలన.
4. సాహిత్య యుగ విభజనను చారిత్రక దృష్టితో పరిశీలింపజేయడం.
5. ఆయా కాలాల్లోని సామాజిక పరిస్థితుల ఆధారంగా కావ్యవస్తువుల్లో చోటుచేసుకొన్న మార్పులను నమోదు చేయించడం.
6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**❖ ప్రశ్నాపత్ర నమూనా ❖**

**అ-విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్న ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. 5×5=25 మా.

**ఆ-విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా <u>రెండు</u> ప్రశ్నలు ఇచ్చి, ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5×10=50 మా.

## ❖ మాదిరి ప్రశ్నాపత్రం ❖

### అ–విభాగము

క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 5 మార్కులు. 5×5=25 మా.

1. సాహిత్యచరిత్ర–యుగ విభజన
2. ఆదికవి నన్నయ
3. నాచన సోమన
4. బమ్మెరపోతన
5. ప్రబంధం
6. వసుచరిత్ర
7. శతకం
8. విజయరాఘవ నాయకుడు.

### ఆ–విభాగము

క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 10 మార్కులు. 5×10=50 మా.

9. 'చరిత్ర–సంస్కృతి–సమాజం సాహిత్యం'– వీటి మధ్య సన్నిహిత సంబంధాన్ని వివరించండి.

(లేదా)

ప్రాఙ్నన్నయ యుగ భాషా సాహిత్యాలను విశ్లేషించండి.

10. నన్నయ భారతాంధ్రీకరణ పద్ధతిని వివరించండి.

(లేదా)

శివకవి యుగ విశిష్ట లక్షణాలను గూర్చి రాయండి.

11. తిక్కన కవితాశిల్పాన్ని విమర్శనాత్మకంగా రాయండి.

(లేదా)

శ్రీనాథుని కృతులను గూర్చి సమీక్షించండి.

12. ప్రబంధ లక్షణాలను వివరించి, 'ఆముక్తమాల్యద' ప్రబంధంలో అన్వయించండి.

(లేదా)

అష్టదిగ్గజకవులను గూర్చి తెలిపి, వారి కృతులను సమీక్షించండి.

13. దక్షిణాంధ్రయుగ విశిష్టతను తెలియజేయండి

(లేదా)

పదసాహిత్యాన్ని నిర్వచించి, వివరిస్తూ, సంకీర్తన లక్షణాలను రాయండి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు
## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-4
## కోర్సు-4 : ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర

యూనిట్ల సంఖ్య: 5 పీరియడ్ల సంఖ్య: 75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాష ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగుసాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకోగలరు.
2. సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించిందీ గ్రహిస్తారు.
3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడంద్వారా, సమాజంపై సాహిత్య ప్రభావాన్ని తెలుసుకోగలరు.
4. మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవాన్ని అవగాహన చేసుకోగలరు.
5. సమకాలీన ఆధునిక కవితాధోరణులను అవగాహన చేసుకోవడం ద్వారా, అస్తిత్వవాదాలపట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకోగలరు.

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్–I: ఆధునిక కవిత్వం–ఆవిర్భావ వికాసాలు**

1. ఆధునిక కవిత్వలక్షణాలు; ఆధునిక కవిత్వంలో ఉద్యమాలు, వాదాలు, ధోరణులు
2. ఆధునిక కవిత్వ ప్రక్రియలు
3. ఆధునిక తెలుగు సాహిత్య దీపధారులు–వీరేశలింగం, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు

**యూనిట్–II: భావకవిత్వం**

4. భావకవిత్వం–నిర్వచనం, లక్షణాలు, భావకవితా శాఖలు
5. భావకవులకు మార్గదర్శి–రాయప్రోలు సుబ్బారావు; భావకవితాపితామహుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. ప్రసిద్ధ భావకవులు, కృతులు–సమీక్ష.

**యూనిట్–III: అభ్యుదయ, విప్లవ కవిత్వాలు**

7. అభ్యుదయ కవిత్వం– నిర్వచనం, అంతర్జాతీయ పరిణామాలు, నేపథ్యం;మార్క్సిజం ప్రభావం.
8. శ్రీశ్రీ–మహాప్రస్థానం; ప్రసిద్ధ అభ్యుదయ కవులు–కృతులు–సమీక్ష.
9. తెలంగాణా పోరాట కవిత్వం, విప్లవకవిత్వం

**యూనిట్–IV: వచన కవిత్వం**

10. వచన కవిత్వం–ఆవిర్భావ, వికాసాలు
11. నవ్యసంప్రదాయ కవిత్వం–స్వరూప స్వభావాలు, చరిత్ర
12. నయాగరా, చేతనావర్త, అనుభూతి కవులు–కృతులు–సమీక్ష

**యూనిట్–V: సమకాలీన ఆధుని కవితా ధోరణులు**

13. స్త్రీవాదకవిత్వం–నేపథ్యం, ప్రధానాంశాలు, వస్తువైవిధ్యం
14. ప్రసిద్ధ స్త్రీవాద కవయిత్రులు–రచనలు
15. దళితవాదం, మైనార్టీవాదం, ప్రాంతీయవాదం

**ఆధార గ్రంథాలు:**

1. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం) – ఆచార్య జి. నాగయ్య
2. తెలుగులో కవిత్వోద్యమాలు – సం. ఆవుల మంజులత
3. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు – సం. ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు
4. చారిత్రక సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర – ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి
5. తెలుగు సాహిత్య చరిత్ర – ద్వా.నా.శాస్త్రి

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. ఆధునిక కావ్యాలకు ఆంగ్ల మాతృకలను, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన రచనలను విద్యార్థులచేత పరిశీలింపజేయడం.
2. తరగతిలోని విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక 'రచయితను' అంశంగా ఇచ్చి, వ్యక్తిగత ప్రాజెక్టులు తయారు చేయించడం.
3. 'ప్రసిద్ధ రచనలు–రచయితలు','కావ్యాలు–కవులు' మొదలైన అంశాల్లో క్విజ్‌పోటీలు నిర్వహించడం.
4. అంతర్జాతీయ పరిణామాల ఆధారంగా వచ్చిన 'మార్క్సిజం' పై బృందచర్చ నిర్వహించడం
5. తెలంగాణా సాయుధ పోరాట నేపథ్యాన్ని చారిత్రికకోణంలో పరిశీలింపజేయడం
6. సమకాలీన అస్తిత్వవాద ఉద్యమాలను ప్రత్యేకంగా పరిశీలింపజేయడం
7. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**❖ ప్రశ్నాపత్ర నమూనా ❖**

**అ–విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్న ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. 5×5=25 మా.

**ఆ–విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు–ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5×10=50 మా.

## ❖ మాదిరి ప్రశ్నాపత్రం ❖

### అ–విభాగము

క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 5 మార్కులు. 5×5=25 మా.

1. ఆధునిక కవిత్వం–లక్షణాలు
2. రాయప్రోలు సుబ్బారావు
3. విప్లవకవిత్వం
4. అనుభూతి కవులు
5. స్త్రీవాద కవిత్వం
6. దళితవాద కవిత్వం
7. మహాప్రస్థానం
8. అధివాస్తవికతా వాదం

### ఆ–విభాగము

క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.
ప్రతి సమాధానానికి 10 మార్కులు. 5×10=50 మా

9. ఆధునిక కవిత్వంలోని వాదాలను గూర్చి రాయండి.

(లేదా)

ఆధునిక కవిత్వ ప్రక్రియలను గూర్చి వివరించండి.

10. అడుగుజాడ గురజాడది – విమర్శనాత్మకంగా రాయండి.

(లేదా)

భావకవిత్వాన్ని నిర్వచించి, లక్షణాలు రాసి, భావకవితా శాఖలను తెలియజేయండి.

11. అభ్యుదయ కవిత్వం నేపథ్యం, నిర్వచనం రాస్తూ, దానిపై మార్క్సిజం ప్రభావాన్ని విశ్లేషించండి.

(లేదా)

తెలంగాణా పోరాట కవిత్వాన్ని గూర్చి వివరించండి.

12. నవ్య సంప్రదాయ కవిత్వ స్వరూప స్వభావాలను వివరించండి.

(లేదా)

వచనకవిత్వ ఆవిర్భావ వికాసాలను తెలపండి.

13. స్త్రీవాద కవిత్వ నేపథ్యాన్ని, ప్రధానాంశాలను సమీక్షించండి.

(లేదా)

సమకాలీన ఆధునిక తెలుగుకవితా ధోరణులను వివరించండి.

# బి.ఏ., తదితర ప్రోగ్రాములు

## అంశం: స్పెషల్ తెలుగు సెమిస్టర్-4

## కోర్సు-5 : తెలుగు సాహిత్య విమర్శ

యూనిట్ల సంఖ్య: 5 పీరియడ్ల సంఖ్య: 75

---

❖ **అభ్యసన ఫలితాలు:-**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. కళలు, సాహిత్యం ఎలా పుడుతున్నాయో గుర్తిస్తూ, కళల్లోని రకాలను, కవిత్వం యొక్క ప్రత్యేకతను గ్రహిస్తారు.
2. కావ్య స్వరూపాన్ని; ప్రాచీన, ఆధునిక కవుల అభిప్రాయాలను అవగాహన చేసుకుంటారు.
3. కావ్యహేతువులను, కావ్య ప్రయోజనాలను, కావ్యభేదాలను గుర్తించడం ద్వారా సాహిత్యం ఎందుకోసమో విశ్లేషించగలుగుతారు.
4. రససూత్రాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా కళాభిరుచిని పొందుతారు.
5. ధ్వని స్వరూపాన్ని గ్రహించడం ద్వారా కావ్యానందాన్ని ఆస్వాదిస్తారు.
6. కావ్యలక్షణాలను సంప్రదాయ పద్ధతిలో విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం ద్వారా సంప్రదాయసాహిత్యంలోని విశిష్టతను గ్రహిస్తారు.

# పాఠ్య ప్రణాళిక

**యూనిట్-I: 'కళలు' - కావ్యము / కవిత్వము**

1. కళ-ఉత్పత్తి-భిన్న వాదాలు; దృశ్య-శ్రవ్యకళలు, లలితకళలు; లలితకళల్లో కవిత్వస్థానం
2. కావ్యం-కవి; కావ్య నిర్వచనాలు-ప్రాచ్యులు, పాశ్చాత్యులు
3. కావ్యం/కవిత్వం-ప్రాచీన, ఆధునిక తెలుగు కవుల అభిప్రాయాలు

**యూనిట్-II: కావ్యహేతువులు, కావ్యప్రయోజనాలు, కావ్యభేదాలు**

4. కావ్యహేతువులు - ప్రతిభ, వ్యుత్పత్తి-అభ్యాసము-సమగ్ర విశ్లేషణ
5. కావ్యప్రయోజనాలు-ప్రాచీన, ఆధునిక దృక్పథాలు
6. కావ్యభేదాలు

**యూనిట్-III: రసతత్వం**

7. రససూత్రము-విభావ, అనుభావ, సాత్విక, సంచారీ భావాలు
8. రసోత్పత్తి వాదాలు (రసనిష్ఠ)-భట్టలోల్లటుడు, భట్టనాయకుడు, శ్రీశంకుకుడు, అభినవగుప్తుడు
9. రససంఖ్య; రస సమీకరణ వాదాలు/ రసైకత్వం

**యూనిట్-IV: ధ్వని**

10. ధ్వని : ధ్వని స్వరూపం, ధ్వని నిర్వచనం, ధ్వని సిద్ధాంతం, ధ్వనికావ్య లక్షణం
11. అభిధ, లక్షణ, వ్యంజన
12. ధ్వని భేదాలు

**యూనిట్-V: సంప్రదాయసాహిత్యం-విమర్శాపద్ధతులు**

13. సాహిత్య విమర్శ-మౌలికాంశాలు, ప్రయోజనాలు
14. సాహిత్య విమర్శ- సంప్రదాయ విమర్శాపద్ధతులు
15. విమర్శా వ్యాసం - (తిక్కన తెరువులు) ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
    (చూ. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు - పుట 55 నుండి 60 వరకు)

**ఆధారగ్రంథాలు :**

1. సాహిత్య సోపానాలు– ఆచార్య దివాకర్ల వేంకటావధాని
2. సాహిత్య శిల్ప సమీక్ష – ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
3. కావ్యాలోకము–నండూరి రామకృష్ణమాచార్య
4. ధ్వన్యాలోకము (లోచన సహితం) – ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు
5. రసోల్లాసము – ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
6. భారత ధ్వని దర్శనము – ఆచార్య శలాక రఘునాథ శర్మ

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. స్థానిక విమర్శకుల చేత ప్రసిద్ధ కావ్యాలపై ప్రసంగవ్యాసాలు ఇప్పించడం.
2. ప్రసిద్ధకావ్యాల పైన వచ్చిన విమర్శాగ్రంథాలలోని వ్యాసాలను విద్యార్థులచేత చదివించి, సొంత మాటల్లో రాయించడం.
3. ఆధునిక కవుల ప్రసంగాలను, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం (ఆడియో విజువల్) సాయంతో విద్యార్థులకు ప్రదర్శించడం.
4. ప్రాచీన సంస్కృత ఆలంకారిక గ్రంథాలను పరిశీలింపజేయడం.
5. భారతీయాలంకారిక శాస్త్ర కావ్యలక్షణాలను ప్రాచీన కావ్యాల్లో సమన్వయించడం.
6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**❖ ప్రశ్నాపత్ర నమూనా ❖**

**అ–విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు – ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్న ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి. 5×5=25 మా.

**ఆ–విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు–ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా <u>రెండు</u> ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5. 5×10=50 మా.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## స్పెషల్ తెలుగు

## ప్రాచీన కవితా పరిచయం

## మాదిరి ప్రశ్నాపత్రం

## సెమిస్టర్ –1 పేపర్ – 1

**క్రెడిట్స్ – 5**

**సమయం: 3 గం॥లు** **మార్కులు: 75**

---

## అ–విభాగము

**(అ) ఈ క్రింది పద్యములలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యములు వ్రాయుము. 1×8=8 మా**

అట ( జని కాంచె భూమిసురు( డంబర చుంబి శిర స్సరజ్ఝరీ
పటల ముహుర్ముహు ర్లుఠదభంగ తరంగ మృదంగ నిస్స్వన
స్ఫుట నటనానుకూల పరిపుల్ల కలాప కలాపిజాలమున్
గటక చరత్క రేణు కర కంపిత సాలము శీతశైలమున్.

(లేదా)

తమ్ముని గూడి పుణ్య గుణధాము(డు, రాము(డు వచ్చి మాల్యవం
తమ్మున సైన్య సంఘము ముదంబున( గొల్వ(గ నుండి, భూమిపై
మిమ్ముల( జూచి రండనుచు మేటి కపీంద్రుల ( బుచ్చి, యందు మొ
త్తమ్ముగ మమ్ము( గొందఱను దక్షిణ భాగము చూడ( బంపుచున్.

**(ఆ) ఈ క్రింది పద్యాలలో ఒక దానికి పాదభంగ దోషము లేకుండా పూరించుము. 1×3=3 మా**

పటుతర నీతిశాస్త్రచయ పారగు ….యథార్థపు బ్రాహ్మణుండవే..

(లేదా)

'విను మొక బ్రాహ్మణుండు ……. చూచి వణిగ్జనంబుతోన్.

**(ఇ) ఈ క్రింది సందర్భ వ్యాఖ్యలలో <u>నాల్గింటికి</u> జవాబు లిమ్ము. 4×3=12 మా**

1. మిత్రుడ యెక్కుడను మాట మెత్తురు ప్రాజ్ఞుల్
2. వినుత గుణశీల మాటలు వేయునేల?
3. చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రి!
4. తల్లియ సర్వాంగ రక్ష తనయుల కెల్ల
5. మ్రొక్కి నిలుచుండి కరముల మోడ్చి పలికె
6. కరకంపిత సాలము శీత శైలమున్

**(ఈ) ఈ క్రింది ప్రశ్నలలో నాల్గింటికి సంగ్రహ రూప సమాధానములిమ్ము. 4×3= 12 మా**

1. విరూపాక్షుడు 2. పాల్గురికి సోమన రచనలు 3. తిక్కన సోమయాజి
4. హిరణ్యకశిపుడు 5. అల్లసాని పెద్దన కవి పరిచయం 6. హనుమ

**(ఉ) ఈ క్రింది వానిలో మూడింటికి వ్యాసరూప సమాధానములు వ్రాయుము. 3×8=24 మా**

1. బెజ్జ మహాదేవి పాఠ్యభాగ సారాంశము
2. నాడీజంఘుని పాత్ర చిత్రణ
3. ప్రహ్లాదుని భక్తి
4. ప్రవరాఖ్యుని పాత్ర చిత్రణ
5. 'అశోక వనంలో జానకి' పాఠ్యభాగం ఆధారంగా మొల్ల కవితా రీతులు.
6. ప్రహ్లాద చరిత్ర ఆధారంగా పోతన కవితా రీతులు వివరించుము.

**<u>ఆ–విభాగము</u>**

**(ఊ) వ్యాకరణము**

**క. ఈ క్రింది వానిలో నాలుగు పదములను విడదీసి సంధి పేరు వ్రాయుము. 4×1=4 మా**

1. అవ్విప్రుడు 2. నీడన్ జేరి 3. పాత్రంబగుచున్
4. సురేంద్రులు 5. నళినాక్షుడు 6. లోకైక

**(ఖ) ఈ క్రింది వానిలో నాలుగు సమాస పదములకు విగ్రహ వాక్యములు, సమాస నామములు వ్రాయుము. 4×1= 4 మా**

1. కామరోషాదులు 2. నిశాచరాగ్రణి 3. దంతచ్ఛాయ
4. పుణ్యగుణధాముడు 5. పంకజముఖి 6. హృదయాబ్జము

**(గ) ఈ క్రింది అలంకారములలో ఒకదానికి లక్ష్య లక్షణముల సమన్వయము చేయుము 1×4=4 మా**

1. లాటాను ప్రాసము 2. అంత్యానుప్రాసము

**(ఘ) ఈ క్రింది వృత్తములలో ఒక దానిని సోదాహరణముగా గణవిభజన చేసి యతి ప్రాసలను గుర్తించి లక్షణములను వ్రాయుము. 1×4=4 మా**

1. చంపకమాల 2. మత్తేభము

* * *

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## స్పెషల్ తెలుగు

## ఆధునిక కవితా పరిచయం

### మాదిరి ప్రశ్నా పత్రం

**సెమిస్టర్-2 పేపర్-2** **క్రెడిట్స్ - 5**

**సమయం: 3 గం॥లు** **మార్కులు: 75**

---

**1. ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్యములు వ్రాయుము.** **1×8=8 మా**

మృగ పక్షిత్వ విచిత్ర ధర్మములు మూర్తిన్ దాల్చియున్నట్టి నీ
మొగముం జూడదు లోకమట్టి శకునంబుల్ ప్రాత పట్టింపులు
న్దగవీ పేదకు రమ్ము గబ్బిలపు చానా నాదు స్వాంతమ్ములో
దిగులుం బాపి పినాకపాణి కొొక సందేశంబు నందింతువా

(లేదా)

విప్రాశీ:ఫల భాజనుం డతడు తన్నెన్ భూసుర శ్రేణి బ్ర
హ్మప్రీత మ్మనుచున్ త్రిలింగముల సంధ్యల్ మూట సేవించె వే
దప్రామాణ్యముగాగ నాంధ్రపతి, యేతద్దివ్య యోగాతి ని
ష్ఠాప్రీతుండయినాడు త్రైపురసతీ సౌభాగ్య నిర్ణేతయున్.

**2. ఈ క్రింది పద్యములలో ఒకదానికి పాదభంగ దోషము లేకుండా వ్రాయుము?** **1×3= 3 మా**

ఆ పుర రాజ్యలక్ష్మి ............................ వాయుచలద్విలసత్పతాకయై.

(లేదా)

ప్రతిమల పెండ్లి సేయుటకు ....................భాగ్య విహీనుల క్షుత్తు లారునే?

**3. ఈ క్రింది కవితలలో ఒకదానికి భావము వ్రాయుము.** **1×3=3 మా**

ఏ పూర్వ పుణ్యమో ఏ యోగ బలమో
జనియించినాడవీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె నా తల్లి కనక గర్భమున

(లేదా)

ముగ్గుబుట్ట వంటి తలా,
ముడుతల తేరిన దేహం
కాంతిలేని గాజు కళ్ళు
తన కన్నా శవం నయం

**1. ఈ క్రింది వానిలో మూడింటికి సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయుము.** **3×3= 9 మా**

(క) లేదురా ఇటువంటి భూదేవి యెందు.

(ఖ) విరిగి పడియె నిశుంభుపై పిట్టపిడుగు.

(గ) దొరకదిచ్చట నానంద కిరణ లవము.

(ఘ) పక్కనున్న బండరాతి
పగదిగనేపడి ఉన్నది.

(ఙ) వారి పాదాల తారా మంజీరాలు.

**5. ఈ క్రింది ప్రశ్నలలో నాల్గింటికి సంగ్రహ సమాధానములు వ్రాయుము.** **4×3= 12 మా**

1. విశ్వనాథ వారి రచనలు.
2. రాయప్రోలు వారి రచనలు.
3. శ్రీ శ్రీ రచనలు
4. తిలక్ అభ్యుదయ దృక్పథం.
5. గుర్రం జాషువా గారి రచనలు
6. జాషువా గారి బిరుదులు – సత్కారాలు

**6. ఈక్రింది వానిలో అన్ని వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.** **5×8= 40 మా**

(1) విశ్వనాథ సత్యనారాయణ 'వేఁగీ క్షేత్రము' ఇతివృత్తం వివరించండి.

(లేదా)

"ఆంధ్ర ప్రశస్తి" పాఠ్యభాగ ఆధారంగా విశ్వనాథ కవితా శిల్పాన్ని చర్చించండి.

(2) జాషువా గారి గబ్బిలం ఇతివృత్తం వివరించండి.

(లేదా)

"గబ్బిలం" పాఠ్యాంశం ఆధారంగా జాషువా గారి కవితా శైలిని వివరించండి.

(3) రాయప్రోలు సుబ్బారావు గారి కవిత ద్వారా వ్యక్తమైన దేశభక్తి.

(లేదా)

'జన్మభూమి' పాఠ్యభాగ సారాంశము

(4) 'భిక్షు వర్షీయసి' ఆధారంగా శ్రీశ్రీ చైతన్య స్రవంతి పద్ధతిని వివరించండి.

(లేదా)

'ప్రపంచం బాధ శ్రీశ్రీ బాధ' 'భిక్షు వర్షీయసి' ఆధారంగా చర్చించండి.

(5) అమృతం కురిసిన రాత్రి సారాంశం వ్రాయుము?

(లేదా)

మీ పాఠ్యభాగం ఆధారంగా తిలక్ కవితా ధోరణి వ్రాయుము.

-----

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## స్పెషల్ తెలుగు

## ప్రాచీన సాహిత్య చరిత్ర

**మాదిరి ప్రశ్నా పత్రం**

**సెమిస్టర్-3 పేపర్ - 3** **క్రెడిట్స్ - 5**

**సమయం: 3 గం॥లు** **మార్కులు: 75**

---

**అ-విభాగము**

**ఈ క్రింది వానిలో ఐదింటికి సంగ్రహ సమాధానములు వ్రాయుము.** **5×5= 25 మా**

1. పాల్కురికి సోమన
2. భారత అవతారిక
3. శ్రీనాథుని రచనలు
4. ప్రాఙ్నన్నయ యుగంలో విభక్తి రూపాలు
5. నృసింహ పురాణం
6. అముక్తమాల్యద
7. రఘునాథ నాయకుడు
8. కృష్ణాధ్వరి

**ఆ-విభాగము**

**ఈ క్రింది ప్రశ్నలన్నింటికి వ్యాసరూప సమాధానములు వ్రాయుము?** **5×10= 50 మా**

9. ప్రాఙ్నన్నయ యుగంలో వచ్చిన తెలుగు శాసనాలను గూర్చి వ్రాయుము

(లేదా)

ప్రాఙ్నన్నయ యుగంలోని నామవాచక, సర్వనామ, సంఖ్యా వాచక మరియు విశేషణాలను గూర్చి వ్రాయండి

10. నన్నయ భారతాంధ్రీకరణ విధానమును వివరింపుము

(లేదా)

తిక్కన కవితా రీతులను గూర్చి వ్రాయుము.

11. తెలుగు లోకి వచ్చిన పురాణ అనువాదములను గురించి వ్రాయుము.

(లేదా)

శ్రీనాథుని కవితారీతులు వ్రాయుము

12. మనుచరిత్ర ఆధారంగా ప్రబంధ లక్షణాలను గురించి వివరింపుము?

(లేదా)

పింగళి సూరన గారి కళా పూర్ణోదయమును గూర్చి వ్రాయుము

13. దక్షిణాంధ్ర యుగంలోని కవయిత్రులను గూర్చి వ్రాయుము

(లేదా)

చేమకూర వేంకట కవి విజయ విలాసమును గూర్చి వ్రాయుము

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

**స్పెషల్ తెలుగు**

**ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర**

**మాదిరి ప్రశ్నా పత్రం**

**సెమిస్టర్-4 పేపర్-4** **క్రెడిట్స్ - 5**

**సమయం: 3 గం॥లు** **మార్కులు: 75**

---

**అ-విభాగము**

**ఈ క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానములు వ్రాయుము.** **5×5=25 మా**

1. ఆధునిక కవిత్వం- లక్షణాలు
2. రాయప్రోలు సుబ్బారావు
3. విప్లవ కవిత్వం
4. అనుభూతి వాద కవులు
5. స్త్రీ వాద కవిత్వం
6. దళిత వాద కవిత్వం
7. మహా ప్రస్థానం
8. అధివాస్తవికతా వాదం

**ఆ-విభాగము**

**ఈ క్రింది ప్రశ్నలన్నింటికి వ్యాసరూప సమాధానములు వ్రాయుము.** **5×10= 50 మా**

9. ఆధునిక కవిత్వంలోని వివిధ వాదాలను గూర్చి రాయండి.

(లేదా)

ఆధునిక కవిత్వ పక్రియలను గురించి వివరించండి.

10. 'అడుగు జాడ గురజాడది'-విమర్శనాత్మకంగా రాయండి.

(లేదా)

భావకవిత్వాన్ని నిర్వచించి, లక్షణాలు వ్రాసి భావకవితా శాఖలను తెలియజేయండి.

11. అభ్యుదయ కవిత్వం నేపథ్యం, నిర్వచనం రాస్తూ, దానిపై మార్క్సిజం ప్రభావాన్ని విశ్లేషించండి.

(లేదా)

తెలుగులో వచ్చిన ఉద్యమ కవిత్వాలను గూర్చి వ్రాయండి.

12. నవ్య సంప్రదాయ కవిత్వ స్వరూప స్వభావాలను వివరించండి.

(లేదా)

వచన కవిత్వ ఆవిర్భావ వికాసాలను తెలపండి.

13. స్త్రీ వాద కవిత్వ నేపథ్యాన్ని, ప్రధానాంశాలను సమీక్షించండి.

(లేదా)

సమకాలీన ఆధునిక తెలుగు కవితా ధోరణులను వివరించండి.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం

## స్పెషల్ తెలుగు

## తెలుగు సాహిత్య విమర్శ

**మాదిరి ప్రశ్నా పత్రం**

**సెమిస్టర్ – 4 పేపర్ – 5** **క్రెడిట్స్ – 5**

**సమయం: 3 గం॥లు** **మార్కులు: 75**

---

### అ–విభాగము

**ఈ క్రింది వానిలో ఐదింటికి సంక్షిప్త సమాధానములు వ్రాయుము.** **5×5= 25 మా**

1. లలిత కళలు
2. కవిత్వం
3. నాట్యశాస్త్రం
4. కావ్య భేదాలు
5. రస సంఖ్య
6. మమ్మటుడు
7. వ్యంజన
8. ఉత్తమ విమర్శకుని లక్షణాలు

### ఆ–విభాగము

**ఈ క్రింది ప్రశ్నలన్నింటికి వ్యాసరూప సమాధానములు వ్రాయుము.** **5×10= 50 మా**

9. కావ్య నిర్వచనములను గూర్చి చర్చించండి.

(లేదా)

సాహిత్య విమర్శకు తెలుగు ఆలంకారికులు చేసిన సేవ ఎట్టిది?

10. కావ్య హేతువులను గురించి విశ్లేషణాత్మక వ్యాసం వ్రాయండి.

(లేదా)

కావ్య ప్రయోజనాలను విశ్లేషించండి.

11. రస సూత్రాన్ని సమగ్రంగా చర్చించండి.

(లేదా)

రసోత్పత్తి వాదాలను గూర్చి భారతీయ ఆలంకారికుల అభిప్రాయాలు వ్రాయండి.

12. ‘ధ్వనిరాత్మా కావ్యస్య’ చర్చించండి.

(లేదా)

ధ్వని భేదాలను సమగ్రంగా చర్చించండి.

13. సంప్రదాయ విమర్శా పద్ధతులను గూర్చి వివరించండి.

(లేదా)

కళను నిర్వచించి లలిత కళలలో కవిత్వ స్థానాన్ని సమీక్షించండి.